సంపుటి :02 సంచిక :158 పేజీలు :06


వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

బుధవారం 13, ఆగస్టు 2025



కాళేశ్వరం

## మోటార్లు ఆన్ చేయాలి

- రిజర్వాయర్లు నింపాలి..
- రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి..
- ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కు మాజీ మంత్రి హరీశ్ లేఖ

02

# కృష్ణమ్మ.. కనువిందు

సాగర్ వద్ద సందడి

02

భారీ వర్షాలతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. నాగార్జునసాగర్ జలాశయం 26 క్రస్ట్ గేట్ల నుంచి జాలువారుతున్న కృష్ణమ్మ సోయగాలను తిలకించేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో 2,28,601 క్యూసెక్కులుగా ఉండగా, ఔట్‌ఫ్లో 2,73,117 క్యూసెక్కులుగా నమోదైంది. 590 అడుగుల పూర్తిస్థాయి నీటిమట్టానికి గాను, ప్రస్తుత నీటిమట్టం 589.30 అడుగులకు చేరుకుంది. పాలనురగలా జాలువారుతున్న జలధారలను చూసి పర్యాటకులు ఆనందం వ్యక్తం చేస్తూ, తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు. – అక్షర దర్బార్, నాగార్జునసాగర్





## జలమయమైన ట్రై సిటి

సహాయ చర్యల్లో అధికార యంత్రాంగం

05



## వెంకటమల్లుకు ప్రతిష్టాత్మక పదవి

ఐక్యరాజ్యసమితి ప్రోగ్రాం ఆఫీసర్ గా నియామకం

04




'ధరణి' పోర్టల్ స్థానంలో 'భూ భారతి' తీసుకొచ్చి రైతుల భూ సమస్యలన్నీ త్వరితగతిన పరిష్కరిస్తామని దరఖాస్తులు స్వీకరించింది. ఆగస్టు 15వ తేదీలోపు ఒక్క సమస్య కూడా పెండింగ్ లేకుండా చేస్తామని గ్రామ రెవెన్యూ సభల్లో ప్రజాప్రతినిధులు గొప్పలు చెప్పుకొచ్చారు. తీరా చూస్తే గడువు ఇంకా వారం రోజులు మాత్రమే మిగిలి ఉంది. కానీ, ఇప్పటివరకు రైతులకు నోటీసులు జారీచేసే ప్రక్రియ కూడా ఇంకా పూర్తికాలేదు. దీంతో తమ భూ సమస్యలకు పరిష్కారం ఎప్పుడు లభిస్తుందోనని రైతులు అయోమయంలో పడ్డారు.

- అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి

02

- రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది దరఖాస్తులు
- క్షేత్రస్థాయిలో వేధిస్తున్న సాంకేతిక సమస్యలు
- ఆపరేటర్లు ఆన్‌లైన్ చేస్తుండగా సర్వర్ సమస్యలు
- కష్టతరంగా పాత రికార్డుల డిజిటైజేషన్
- పెదవి విరుస్తున్న తెలంగాణ రైతాంగం

## సమస్యల ఊబి.. భూ భారతి

పంద్రాగస్టు లోపు సమస్యలుండవన్న రాష్ట్రప్రభుత్వం

# కొయ్యూరు పీఎస్ లో ఎస్పీ తనిఖీ

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: ప్రజలకు అందుబాటులో ఉంటూ, పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు భరోసా కల్పించే విధంగా పోలీసులు పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. బుధవారం వార్షిక తనిఖీలో భాగంగా కొయ్యూరు పోలీసు స్టేషన్ ను ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ సిబ్బంది పనితీరును, వివిధ రకాల రికార్డ్స్ పరిశీలించడంతో పాటు, వివిధ ఫిర్యాదులపై చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ ఇన్వెస్టిగే



షన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో కాటారం డిఎస్పీ సూర్యనారాయణ, సీఐ నాగార్జున రావు, ఎస్సైలు మహేంద్ర కుమార్, రజన్ కుమార్, సిసి ఫసీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయుత

అక్షర దర్బార్, (నూగూరు) వెంకటాపురం : ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న మండలంలోని వీరభద్రవరం గ్రామానికి చెందిన ఎక్కిపోయిన వెంకటేశ్వర్లను జాతీయ సంక్షేమ సంఘం నాయకులు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.4వేల నగదు, 25 కేజీల బియ్యం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో పోనగంటి కృష్ణారావు, సోలం సుధాకర్, పోడెం సురేష్, బట్ట పురుషోత్తం, ధర్రాజు కృష్ణమూర్తి, మంచెర్ల మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.







**'ధరణి' పోర్టల్ స్థానంలో 'భూ భారతి` తీసుకొచ్చి రైతుల భూ సమస్యలన్నీ త్వరితగతిన పరిష్కరిస్తామని దరఖాస్తులు స్వీకరించింది. ఆగస్టు 15వ తేదీలోపు ఒక్క సమస్య కూడా పెండింగ్ లేకుండా చేస్తామని గ్రామ రెవెన్యూ సభల్లో ప్రజాప్రతినిధులు గొప్పలు చెప్పకొచ్చారు. తీరా చూస్తే గడువు ఇంకా వారం రోజులు మాత్రమే మిగిలి ఉంది. కానీ, ఇప్పటివరకు రైతులకు నోటీసులు జారీచేసే ప్రక్రియ కూడా ఇంకా పూర్తికాలేదు. దీంతో తమ భూ సమస్యలకు పరిష్కారం ఎప్పుడు లభిస్తుందోనని రైతులు అయోమయంలో పడ్డారు.**

# సమస్యల ఊబి.. భూభారతి

- పంద్రాగస్టులోపు సమస్యలుండవన్న రాష్ట్రప్రభుత్వం
- రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది దరఖాస్తులు
- క్షేత్రస్థాయిలో వేధిస్తున్న సాంకేతిక సమస్యలు
- ఆన్‌లైన్ చేస్తుండగా సర్వర్ సమస్యలు
- కష్టతరంగా పాత రికార్డుల డిజిటైజేషన్
- పెదవి విరుస్తున్న తెలంగాణ రైతాంగం

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం తీసుకొచ్చిన 'భూభారతి' చట్టం అమలులో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. పోర్టల్లో ఆపరేటర్లు డాటా ఎంట్రీ చేసే సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ధరణి పోర్టల్‌తో తలెత్తిన సమస్యలకు పరిష్కారం చూపుతుందని ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ, క్షేత్ర స్థాయిలో రైతులకు ఇంకా ఇబ్బందులు తప్పడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు.

## - ప్రధాన సమస్యలివి..

ప్రభుత్వ అవసరాల కోసం తీసుకున్న భూమితో పాటు, మొత్తం భూమిని నిషేధిత జాబితాలో పెట్టడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ జాబితా నుంచి తమ భూమిని తొలగించాలని కోరినా పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. అలాగే సాదాబైనామాలకు సంబంధించినవి చాలా ఎక్కువగా ఉన్నాయి. ఈ అంశంపై హైకోర్టులో కేసు పెండింగ్ లో ఉన్నందున, వాటి పరిష్కారానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయి. భూ పంపిణీలో తేడాలు, సర్వే నంబర్ల మిస్సింగ్, రికార్డుల్లో పేర్లు తారుమారు సమస్యలు పరిష్కరించడం పెద్ద సమస్యగా మారింది. దరఖాస్తులను పరిష్కరించడంలో అధికారులు జాప్యం చేస్తున్నారన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. భూ సమస్యలను పరిష్కరించరించుకునేందుకు రైతులు తాసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

## - కష్టతరంగా పాత రికార్డుల డిజిటలైజేషన్..

ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్‌లో డిజిటలైజ్ చేసిన రికార్డులలో చాలా లోపాలు ఉన్నాయి. ఈ రికార్డులను సరిచేసి, భూభారతిలో చేర్చడం ఒక పెద్ద సవాలుగా మారింది. కొత్త వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన సర్వర్‌లు, నెట్‌వర్క్ వంటి మౌలిక సదుపాయాలు కొన్ని చోట్ల సరిగా లేవని సిబ్బంది వాపోతున్నారు. కొత్త రెవెన్యూ వ్యవస్థను నిర్వహించేందుకు, ప్రజలకు తగిన సాయం అందించడానికి శిక్షణ పొందిన సాంకేతిక నిపుణుల కొరత ఉంది. ధరణి పోర్టల్ నుండి కొత్త భూభారతి పోర్టల్‌కు డేటాను బదిలీ చేయడంలో కొన్ని సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ ప్రక్రియలో డేటా గల్లంతయ్యే అవకాశం లేదా తప్పులుగా నమోదయ్యే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడ్డారు. కొత్తగా రూపొందించిన పోర్టల్ పనితీరుపై కూడా కొన్ని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకేసారి పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చినప్పుడు పోర్టల్ సర్వర్ డౌన్ అవుతుందని ఆపరేటర్లు వాపోతున్నారు. కొన్నిసార్లు పోర్టల్ క్రాష్ కూడా అవుతున్నదని వాపోతున్నారు. జూన్ 19వ తేదీతో రెవెన్యూ గ్రామసభలు పూర్తయ్యాయి. తర్వాత రెండోరోజు నుంచే దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ కొనసాగుతున్నది రోజుకు ఒక్కో ఆపరేటర్ 100– 200 దరఖాస్తులకు మాత్రమే నోటీసులు జనరేట్ చేయగలుగుతున్నారు.

## - సిబ్బంది కొరత..

నోటీసులు జనరేట్ చేయాలంటే కనీసం ఆరు రోజులు పడుతుంది. ఈలోగా ప్రభుత్వం ప్రకటించిన గడువు వచ్చేస్తుంది. ఇంకెప్పుడు నోటీసులు జారీ చేస్తారు ? భూ సమస్యలను పరిష్కరిస్తారు ? అన్న ప్రశ్నలకు సమాధానం దొరక్క రైతులు మదన పడుతున్నారు. భూ భారతి దరఖాస్తుల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో సిబ్బంది కొరత వెంటాడుతున్నది. ప్రతి మండలంలోనూ రెవెన్యూ సిబ్బంది తక్కువగా ఉన్నారు. దరఖాస్తులను జనరేట్ చేసేందుకు ఇంత సమయం పడుతుంటే ఇక సమస్యల పరిష్కారానికి ఇంకెన్ని నెలలు పడుతోందనని రైతులు ఆందోళన చెందుతున్నారు. గ్రామ రెవెన్యూ ఆఫీసర్లను నియమిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి ప్రకటించినా ఇప్పటివరకు కొలిక్కి రాలేదు. నియామక ప్రక్రియ ఇంకా కొనసాగుతూనే ఉంది.



# కాళేశ్వరం మోటార్లు ఆన్ చేయాలి

- రిజర్వాయర్లు నింపాలి..
- రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి
- ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు లేఖ


అక్షరదర్బార్, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మోటర్లు వెంటనే ఆన్ చేసి రిజర్వాయర్లు నింపాలని మాజీ మంత్రి హరీశ్‌రావు బుధవారం ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని కోరారు. ఈమేరకు లేఖ రాసి మీడియాకు విడుదల చేశారు. రిజర్వాయర్లలో నీటిని నింపక పోవడం వల్ల సాగుకు నీరు అందడం లేదని, రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రాజెక్టు పరిధిలో వివిధ జిల్లాలోని రిజర్వాయర్లు మిడ్ మానేరు, అన్నపూర్ణ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్, బస్వాపూర్ రిజర్వాయర్ లను నింపి సుమారు 5లక్షల ఎకరాల ఆయకట్టు పరిధిలోని రైతుల ప్రయోజనాల దృష్ట్యా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ప్యాకెజ్–6 వద్ద గల మోటార్లను ఆన్ చేసి నీటి పంపింగ్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## - లేఖ సారాంశం ఇది..

ప్రస్తుత వానాకాలం పంట సీజన్ లో రైతులు ఇటు వర్షాభావం, అటు ప్రాజెక్టుల్లో రిజర్వాయర్ లలో నీటిని సకాలం లో నింపక పోవడం ద్వారా పంటల సాగు ముందుకు పోక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్న విషయం తెల్సిందే. ఇటీవల ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల వలన వచ్చే ప్రతి నీటి చుక్కని ఒడిసి పట్టడం కోసం సకాలంలో కాళేశ్వరం ప్రాజెక్టు పంప్ లను ఆన్ చేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేస్తున్నాను. లోయర్ మానేరు డ్యామ్ పూర్తి నీటి సామర్థ్యం 24 టీఎంసీలు, ప్రస్తుత నీటి లభ్యత 7టి.ఎం.సి లు ఉన్నాయి. మిడ్ మానేరు నుంచి లోయర్ మానేరు డ్యాంకు నీటిని నింపి ఎస్ఆర్ఎస్పీ స్టేజ్ –2 లోని అవసరమగు ఆయకట్టు కు ఖరీఫ్ మరియు రబీ పంటకు నీరు అందించి రైతులను అదుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత యాసంగి పంట లో కాళేశ్వరం ప్రాజెక్టు లోని రిజర్వాయర్ల పై ఆయకట్టు పరిధిలో 5లక్షల ఎకరాలు సాగు అయిన విషయం గుర్తించి ఈ వానాకాలం పంటకి అదేవిదంగా వచ్చే యాసంగి పంటకు కూడ సాగు నీరు అందించేలా కాళేశ్వరం ప్రాజెక్టు అంతర్భాగంలోని అన్ని రిజర్వాయర్ నింపి తద్వారా వాటి అనుసంధానం గా నిర్మించిన కాలువ లు, చెరువు లు చెక్ డ్యామ్ ల అన్నింటిని నింపాలి అని విజ్ఞప్తి చేశారు.


# సోలార్ లైట్ బ్యాటరీల చోరీ

**–నర్సంపేటలో కేసు నమోదు**

అక్షర దర్బార్, నర్సంపేట: నర్సంపేట మండలం బాంజిపేట గ్రామంలో సోమవారం అర్ధరాత్రి సోలార్ విద్యుత్ స్తంభానికి చెందిన బ్యాటరీలు చోరీకి గురయ్యాయి. గ్రామ పంచాయతీ కార్యదర్శి స్నేహలత తెలిపిన వివరాల ప్రకారం, ప్రధాన కూడలి బొడ్రాయి వద్ద ఉన్న సోలార్ లైట్ స్తంభంలోని రెండు బ్యాటరీలను (విలువ సుమారు రూ.20వేలు) స్తంభం బాక్సులు ధ్వంసం చేసి గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు కార్యదర్శి స్నేహలత పేర్కొన్నారు.

# నూతన వధూవరులకు రాణా ప్రతాప్ రెడ్డి ఆశీర్వాదాలు



అక్షర దర్బార్,నర్సంపేట : నర్సంపేట నియోజకవర్గానికి చెందిన ముస్కుల అభిలాష్ రెడ్డి – అక్షిత రెడ్డి వివాహానికి బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్ రెడ్డి , కేశవ రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.





నర్సంపేట బాలాజీ కళాశాలలో మాట్లాడుతున్న సీఐ రఘుపతి రెడ్డి



చిట్యాల ప్రభుత్వ పాఠశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న ఏఎస్సై, ఎంఈవో



దుగ్గొండి ఆదర్శ వాణి స్కూల్లో మాట్లాడుతున్న ఎస్ఐ రణధీర్ రెడ్డి

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి పాటుపడాలి

**–సీఐ లేతాకుల రఘుపతి రెడ్డి**

అక్షర దర్బార్, నర్సంపేట: మాదక ద్రవ్యాల నివారణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని నర్సంపేట పట్టణ సీఐ లేతాకుల రఘుపతి రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం నర్సంపేట పోలీస్ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలాజీ మహిళా డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీఐ రఘుపతి రెడ్డి, మాదక ద్రవ్యాల వినియోగం, వాటి అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నర్సంపేట టౌన్ ఎస్ఐ అరుణ్‌కుమార్, బాలాజీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మోర్తాల రామరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనకు పాటుపడాలి

**– ఏఎస్ఐ మధుసూదన్**

అక్షర దర్బార్, చిట్యాల: చిట్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి సమక్షంలో ఏఎస్ఐ మధుసూదన్ సారథ్యంలో విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ మధుసూదన్, ఎంఈవో కోడెపాక రఘుపతి మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలు మానవ మనుగడకు పెనుముప్పు అని, వాటి నిర్మూలనకు ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బొమ్మ రాజమౌళి, రామ్ నారాయణ, శ్రీనివాస్, ఉస్మాన్ అలీ, శంకర్, బుర్ర సదయ్య, సరళదేవి, నీలిమారెడ్డి, విజయలక్ష్మి , మౌనిక, స్వామి, పూర్వ విద్యార్థి గుర్రపుచందర్, పాఠశాల పీడీ సూదం సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ నియంత్రణకు సహకరించాలి

**– ఎస్ఐ రావుల రణధీర్ రెడ్డి**

అక్షర దర్బార్, దుగ్గొండి: మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని దుగ్గొండి ఎస్ఐ రావుల రణధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ ఆదర్శ వాణి స్కూల్‌లో మాదకద్రవ్యాల వినియోగం, అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ఐ రణధీర్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉన్నత లక్ష్యాల కోసం కృషి చేయాలని, తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయొద్దని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆదర్శవాణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ నాగనబోయిన రవి, డైరెక్టర్ బత్తిని కవిత బిక్షపతి, ప్రిన్సిపాల్ స్రవంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా యాత్రను విజయవంతం చేయాలి

**–బీజేపీ మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు వేణుగోపాల రెడ్డి**



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు మోరే వేణుగోపాల రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో మొగుళ్లపల్లిలో జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల రెడ్డి మాట్లాడుతూ, కార్యక్రమం లో భాగంగా గ్రామ గ్రామాన స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను శుభ్రపరచి, ప్రతి ఇంటి మీద త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు బండారు శ్రీనివాస్, అరికాంతపు కృష్ణారెడ్డి, మాజీ ఎస్సీ సెల్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బండారి రవీందర్, జిల్లా నాయకులు పులి వెంకటరెడ్డి, మండల నాయకుడు వంగ రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ర్యాలీ



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టే లక్ష్యంతో మొగుళ్లపల్లిలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీ ఎస్ఎస్ ఇన్‌చార్జి హెచ్ఎం టి. వెంకన్న, ఎన్సీసీ అధికారి జి. రాజయ్య ఆధ్వర్యంలో ఎన్సీసీ క్యాడెట్లు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎస్ఐ అశోక్ మాట్లాడుతూ, "మత్తు పదార్థాల వినియోగం యువతను తప్పుదారి పట్టించే తీవ్రమైన సమస్య. మద్యపానం, గంజాయి, హెరాయిన్, టొబాకో వంటి పదార్థాలు శారీరక, మానసిక, ఆర్థిక నష్టాన్ని కలిగిస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో శ్రీమతి భాగ్యశ్రీ, శ్రీమతి కళ్యాణి, అనిల్ కుమార్, కుమారస్వామి, ప్రవీణ్, రాజు, శ్రీమతి లలిత, శ్రీమతి పద్మ, విజయ భాస్కర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి


**–ఇన్ చార్జి ప్రిన్సిపాల్ మైపాల్ రెడ్డి**



అక్షర దర్బార్, పరకాల: ప్రభుత్వ జూనియర్ కళాశాల పరకాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నషముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేపట్టారు. కార్యక్రమానికి కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ టీ. మైపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, సరైన మార్గంలో నడిచి ఉన్నత స్థానాలు సాధించి తల్లిదండ్రులకు గౌరవం తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎండి సర్దార్, స్టాఫ్ సెక్రటరీ కృష్ణమోహన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ‘ఉపాధి’ డబ్బులు చెల్లించాలి

## –సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా



అక్షర దర్బార్, వెంకటాపురం (నూగూరు): ఉపాధి కూలీలకు కూలీ సొమ్ములు చెల్లించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గ్యానం వాసు ఆరోపించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 18 పంచాయతీలకు చెందిన 4000 కుటుంబాలకు రూ. రెండున్నర కోట్లకు పైగా కూలీలకు బకాయిలు న్నాయని తెలిపారు. వర్షాభావ పరిస్థితుల్లో సొమ్ములు రాక కూలీల జీవనోపాధి కష్టాల్లో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే చెల్లించకపోతే పోరాటాలు ముమ్మరం చేస్తామని హెచ్చరించారు. కాగా, పది రోజుల్లో కూలీ డబ్బులు చెల్లించేలా చర్యలు తీసుకుంటామని సూపరింటెండెంట్ హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. కార్యక్రమంలో కట్ల నరసింహ చారి, కంతి వెంకయ్య, పండా శీను, నిర్మల, రజిత, సుస్మిత కౌసల్య, ఇర్ప సమ్మక్క, కుర్సం పూర్ణ, ఇరుప వీరమ్మ, కురుసం మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటమల్లుకు ప్రతిష్టాత్మక పదవి

## - ఐక్యరాజ్యసమితి ప్రోగ్రాం ఆఫీసర్ గా నియామకం



అక్షరదర్బార్, మహబూబాబాద్: మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన తాడబోయిన వెంకటమల్లు ప్రతిష్టాత్మకమైన పదవికి ఎంపికయ్యారు. ప్రస్తుతం హైదరాబాదులోని రాజేంద్రనగర్ జాతీయ గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ సంస్థలో రీసెర్చ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న వెంకటమల్లు ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్ మెంట్ ఫర్ ఏషియా అండ్ పసిఫిక్ లో ప్రతిష్టాత్మక ప్రోగ్రాం ఆఫీసర్ పదవికి ఎంపికయ్యారు. 15 దేశాల్లో గ్రామీణ అభివృద్ధి పేదరిక నిర్మూలన కోసం ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంస్థలో ప్రోగ్రాం ఆఫీసర్ గా ఆయనకు అవకాశం దక్కింది. బంగ్లాదేశ్ లోని ఢాకాలో ఉన్న సంస్థ ప్రధాన కార్యాలయంలో వెంకటమల్లు ప్రోగ్రాం ఆఫీసర్ (లెర్నింగ్) గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.





# వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలి

- ప్రాజెక్ట్ డైరెక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి
- ప్రభుత్వాసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు

అక్షర దర్బార్, పరకాల: సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఉమ్మడి వరంగల్ జిల్లా సీజనల్ వ్యాధుల నియంత్రణ ప్రత్యేక అధికారి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం పరకాల ఏరియా ఆసుపత్రి, సిద్దాపూర్, వంగపహాడ్ పీహెచ్‌సీలను ఆయన డీఎంహెచ్ఓ డా.ఏ.అప్పయ్య, జిల్లా ఆరోగ్య అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డా.వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండటమే కాకుండా ప్రజల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు. శుభ్రమైన నీరు, సమర్థవంతమైన శానిటేషన్, డ్రై డే అమలు వంటి చర్యలు వ్యాధులను అరికడతాయని పేర్కొన్నారు. డీఎంహెచ్ఓ డా.అప్పయ్య మాట్లాడుతూ, కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ, మున్సిపల్, పంచాయతీ, ఆరోగ్య శాఖలతో సమన్వయం, ఆకస్మిక తనిఖీలు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ నాగార్జున, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. గౌతమ్ చౌహాన్, అడిషనల్ డీఎంహెచ్ఓ, జిల్లా మలేరియా అధికారి డా. టి. మదన్మోహన్ రావు, డా. శ్రీ పాల్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కల నెరవేరుస్తున్నాం..

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
- రేకంపల్లిలో మొదటి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

అక్షర దర్బార్, దుగ్గొండి: రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు. బుధవారం దుగ్గొండి మండలం రేకంపల్లిలో లబ్ధిదారుడు ఇజ్జగిరి విజయ చేరాలు ఇంటి నిర్మాణం పూర్తయ్యి, అట్టహాసంగా మొదటి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం నిర్వహించారు. నియోజకవర్గంలో తొలిసారి జరిగిన ఈ గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి, కుటుంబ సభ్యులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. “ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల సొంతింటి కల నెరవేరుతుంది” అని ఆయన పేర్కొన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో మొత్తం 3,750 ఇండ్లు మంజూరు కాగా, అవి వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం చేస్తున్న ఎమ్మెల్యే దొంతి

# నాణ్యమైన భోజనం అందించాలి

## –అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

అక్షర దర్బార్, పరకాల: గురుకుల హాస్టల్స్‌లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి సూచించారు. బుధవారం దామెర మండలం ఓగ్లాపూర్‌లోని పూలే బీసీ సంక్షేమ గురుకుల పాఠశాల, మైనార్టీ సంక్షేమ, సాంఘిక సంక్షేమ శాఖలకు చెందిన గురుకుల పాఠశాలలు, కళాశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ హాస్టల్స్‌లో పరిశుభ్రత పాటించడంతో పాటు విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందించాలని, వంటకాల్లో తాజా కూరగాయలు, నాణ్యమైన సరుకులు వినియోగించాలని



సూచించారు. నషా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మత్తు పదార్థాల నిర్మూలన, నియంత్రణపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మృతురాలికి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేత


అక్షర దర్బార్ శాయంపేట : పత్తిపాక గ్రామ పద్మశాలీ పరపతి సంఘం సభ్యురాలు కందగట్ల లక్ష్మీకాంత అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. కాగా పద్మశాలీ పరపతి సంఘం ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబసభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు, కమిటీ సభ్యులు, కుల సభ్యులు పాల్గొన్నారు.



# నిండుకుండలా పాకాల

- పరవళ్లు తొక్కుతున్న సరస్సు
- పర్యాటకులతో కళకళ

అక్షర దర్బార్, ఖానాపురం : గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షా లకు నర్సంపేట ప్రాంత ప్రజల కల్పవల్లిగా పేరుపొందిన పాకాల చెరువు నేడు 30 అడుగులకు చేరి మత్తడి పోస్తోంది. దీంతో పాకాల చెరువు నిండుకుండలా కళకళలాడుతుంది.



మత్తడి పోస్తున్న పాకాల సరస్సు



# రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

అక్షర దర్బార్, శాయంపేట: ఆత్మకూరు మండలం హౌస్ బుజుర్గు గ్రామానికి చెందిన షేక్ కమల్ కుమారుడు, పదవ తరగతి విద్యార్థి షేక్ పరాజ్ అహ్మద్ (నేరేడుపల్లి జడ్పిహెచ్ఎస్) రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు.ఈ నెల 12న స్కూల్ నుంచి ఇంటికి వస్తుండగా, టీఎస్ 24 టి 5789 నంబర్ ట్రాక్టర్‌పై ప్రయాణం చేస్తూ, డ్రైవర్ సయ్యద్ ఉమర్ అతివేగంగా నడపడంతో ప్రకృతి వనం దగ్గర సడన్ బ్రేక్ వేయగా, పరాజ్ ట్రాక్టర్ నుంచి కింద పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. బంధువులు వెంటనే ఆస్పత్రికి తరలించినా, చికిత్స పొందుతూ మృతి చెందాడు.ఈ ఘటనపై మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు ట్రాక్టర్ డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ జే. పరమేశ్వర్ తెలిపారు.

# బుగులోని జాతరకు ఒక హెక్టార్ భూమి కేటాయింపు

అక్షర దర్బార్, రేగొండ; మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులో వెలసిన శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతరకు ఒక హెక్టార్ భూమిని  కేటాయించారు.ఈ మేరకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా అటవీ అధికారి నవీన్ రెడ్డి లతో కలిసి సందర్శించి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతరలో స్వామి వారి కొండపైకి ఎక్కే మెట్లను రూ.1.50 కోట్లతో వెడల్పు చేస్తున్నట్లు తెలిపారు. జాతర ప్రాంగణంలో కల్యాణ మండపం, భక్తుల విశ్రాంతి గది, కళ్యాణ కట్ట , మంచినీటి బావి వెడల్పు, కోనేరు సరస్సు వెడల్పు పనులను త్వరలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డీఎస్పీ



సంపత్ రావు, అటవీ అధికారులు గౌతమి, వ్యవసాయ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య ,రేగొండ మండలం అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజన్ రావు, బుగులోని జాతర చైర్మన్ రొంటాల వెంకటస్వామి, తిరుమలగిరి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నిమ్మల విజేందర్, నాయకులు గంగుల రమణారెడ్డి,మేకల బిక్షపతి, మోడెమ్ ఉమేష్ గౌడ్, ఆకుతోట తిరుపతి, పల్నాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# ట్రై సిటీ జలమయం

■ సహాయ చర్యల్లో అధికార యంత్రాంగం

అక్షరదర్బార్, వరంగల్: రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షా లకు వరంగల్, హనుమకొండ, కాజీపేట నగరాలు జలమయమయ్యాయి. కుండపోత వర్షా లకు ముంపు ప్రాంతాలన్నీ అతలాకుతలం అయ్యాయి. గంటల వ్యవధిలోనే 20 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని వాతావరణ నిపుణులు తెలిపారు. త్రీ నగరంలోని పలు కాలనీలో జలమలం అయ్యాయి. శివనగర్, అండర్ బ్రిడ్జి, లక్ష్మీపురం, ఎల్బీనగర్, చింతల్, లోతుకుంట, లేబర్ కాలనీ, ఎన్టీఆర్ నగర్ తదితర ప్రాంతాలు తోపాటు హన్మకొండలోని పోచమ్మ కుంట, గుండ్ల సింగారం, నయీమ్ నగర్, గోకుల్ నగర్, హంటర్ రోడ్, సమ్మయ్య నగర్, ఎల్ వెంకట్ రమణయ్య నగర్, సుందరయ్య నగర్ తదితర ప్రాంతాలు జలమయం అయ్యాయి.
కాజీపేటలోని సోమిడి, అయోధ్య పురం, ఫాతిమా నగర్, కడిపికొండ, డీజిల్ కాలనీ ప్రాంతాల్లో ఇండ్లలోకి నీరు చేరి నగర ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. యుద్ధ ప్రాతిపదికన జిల్లా కలెక్టర్లు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు.
హన్మకొండలోని ముంపు ప్రాంతాల ప్రజలన పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ జిల్లా కలెక్టర్లు టౌన్ హాల్ కు తరలించేందుకు అన్ని చర్యలు చేపట్టారు. వరంగల్ లోని రైల్వే స్టేషన్ ప్లాట్ఫాంలోకి భారీగా నీరూ చేయడంతో పలు రైళ్ల రాకపోకలకు ఇబ్బంది కలిగింది. మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన ఎన్డిఆర్ఎఫ్ బృందాలతో పాటు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, కార్యకర్తలు, కార్పొరేటర్లు సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. ఇదే నేపథ్యంలో రెండు రోజులపాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సెలవులు ప్రకటించారు. నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికార యంత్రాంగం పిలుపునిచ్చింది.

# ‘మహాలక్ష్మి’తో మహిళలకు మేలు

**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**




అక్షర దర్బార్ సంగెం: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ పథకం మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని షాపూర్, లోహిత, రామచంద్రపురం గ్రామాల మీదుగా పునరుద్ధరించబడిన కొత్త ఆర్టీసీ బస్సు సర్వీస్ లను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి  ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ, కర్ణాటకలో మాత్రమే మహిళలకు ఉచిత బస్ ప్రయాణాన్ని అందిస్తున్నారని,త్వరలో ఇతర రాష్ట్రాల్లో కూడా అమలు చేయబోతున్నారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 200 కోట్ల టికెట్లపై ఉచిత బస్ ప్రయాణాల ద్వారా ఆర్టీసీ కి 6వేల కోట్లు లాభం వచ్చిందని తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల మధ్య రవాణా వ్యవస్థను మరింత మెరుగుపరచడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. కొత్త బస్సుల ప్రవేశం ద్వారా ప్రజలకు సమయానికి, సౌకర్యవంతంగా ప్రయాణం చేసే అవకాశం లభిస్తుందని తెలిపారు. భవిష్యత్తులో నియోజకవర్గంలోని మరిన్ని గ్రామాలకు రవాణా సౌకర్యాలను అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సేవలు అందించేందుకు ప్రభుత్వం ఆధ్వర్యంలో కొత్త ఆర్టీసీ బస్సులు ప్రారంభిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో  ఎమ్మార్వో డి రాజ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు చేలేటి మాధవరెడ్డి, కందగట్ల నరహరి, ఎంపీటీసీ చిదురాల రజిత రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణమ్మ కనువిందు

■ భారీ వర్షాలతో కృష్ణానదికి పోటెత్తుతున్న వరద

■ నాగార్జున సాగర్ ఔట్ ఫ్లో 2,73,117 క్యూసెక్కులు

■ సాగర్ ప్రస్తుత నీటిమట్టం 589.30

అక్షరదర్బార్, నాగార్జునసాగర్: నాగార్జున సాగర్ జలాశయం నుంచి క్రస్ట్ గేట్ల నుంచి జాలువారుతున్న కృష్ణమ్మ సోయగాలను పర్యాటకులు కనులారా తిలకిస్తున్నారు. బిరా బిరా మంటూ పరిగెడుతూ కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ సందడి చేస్తోంది. నాగార్జునసాగర్ జలాశయం నుంచి కిందకు అందంగా కృష్ణమ్మ పరవళ్లు పెడుతుండడాన్ని చూసేందుకు జనాలు ఎగబడుతున్నారు. నాగార్జున సాగర్ 26 గేట్ల నుంచి జాలువారుతున్న కృష్ణమ్మ సోయగాలను పర్యాటకులు కనులారా తిలకిస్తున్నారు. పాలనురగలా స్పీల్ వే గుండా కృష్ణమ్మ పరవళ్లు తోక్కుతోంది. సాగర్ క్రస్ట్ గేట్ల నుంచి దిగువకు పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ జలసోయగాలు వీక్షించేందుకు సందర్శకులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఎగువ నుంచి వస్తున్న ప్రవాహంతో నాగార్జున సాగర్ జళకళను సంతరించుకుంది. నాగార్జునసాగర్ వద్ద కృష్ణమ్మ పరవళ్ళు తెలంగాణ వ్యాప్తంగా గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు జిల్లాల్లో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు చెరువులు, కుంటలు వరదలతో నిండిపోయాయి. దీంతో దుగువ ప్రాంతాలకు వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. ఇక, భారీ వర్షాలతో నాగార్జునసాగర్ జలాశయంలోకి పెద్ద ఎత్తు వరద నీరు వచ్చే చేరుతుంది. దీంతో సాగార్ డ్యామ్ నిండుకుండలా మారింది. ఈక్రమంలో అధికారులు జలాశయం 26 గేట్లను ఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులోకి ఇన్‌ఫ్లో 2,28,601 క్యూసెక్కులుగా ఉండగా.. ఔట్‌ఫ్లో 2,73,117 క్యూసెక్కులుగా ఉంది. ఇక, డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 589.20 అడుగులకు చేరుకుంది.
ఎగువ నుంచి భారీగా వరద ప్రవాహం కొనసాగుతుండటంతో సాగర్ వద్ద కనువిందు చేస్తున్న కృష్ణమ్మ సోయగాలను తిలకించేందుకు పర్యాటకులు సాగర్ కు తరలి వస్తున్నారు. క్రస్ట్ గేట్ల మీదుగా జాలువారుతున్న కృష్ణమ్మ అందాలను చూసేందుకు పర్యాటకుల తాకిడి ప్రారంభమైంది. తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా వివిధ ప్రాంతాల నుంచి భారీగా పర్యాటకులు సాగర్ కు వస్తున్నారు. దీంతో కృష్ణమ్మ పరవళ్ళను చూసేందుకు టూరిస్టులు నాగార్జున సాగర్ కు క్యూ కడుతున్నారు. నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాల్లో పర్యాటకులు సందడి చేస్తున్నారు. క్రస్ట్ గేట్ల మీదుగా పాల నూరుగు వలే జాలువారుతున్న కృష్ణమ్మ సోయగాలను పర్యాటకులు తమ సెల్ ఫోన్లలో బంధించుకుంటున్నారు. ప్రాజెక్టు వద్ద ఫోటోలు దిగుతూ పర్యాటకులు సందడి చేస్తున్నారు.




Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA  RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915




# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్
విప్లవంలో
భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం
QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా
వార్తలను పొందండి.

## ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!

## మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915